**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:209 | volume: 1, Issue:209 | గురువారం 26 ఫిబ్రవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## ఇజ్రాయెల్ చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీ




**తెల్ అవీవ్:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇజ్రాయెల్‌కు చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు మరియు శ్రీమతి నెతన్యాహు ఘన స్వాగతం పలికారు. ఈ ఆతిథ్యానికి గౌరవంగా భావిస్తున్నానని, భారత్-ఇజ్రాయెల్ స్నేహాన్ని మరింత బలోపేతం చేసే ఫలప్రదమైన చర్చలు జరగాలని ఆశిస్తున్నానని ప్రధాని తెలిపారు. రెండు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సమావేశాలు జరగనున్నాయి. రక్షణ, వ్యవసాయం, అత్యాధునిక సాంకేతికత, వాణిజ్యం, పెట్టుబడులు, జల నిర్వహణ, సాంస్కృతిక మార్పిడి వంటి కీలక రంగాల్లో సహకారాన్ని విస్తరించే అంశాలపై చర్చలు సాగనున్నాయి. ప్రాంతీయ భద్రతా పరిస్థితులు, గాజా ప్రాంత పరిణామాలు వంటి అంశాలు కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఈ పర్యటన భారత్-ఇజ్రాయెల్ వ్యూహాత్మక భాగస్వామ్యానికి కొత్త ఊపును తీసుకురానుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇరు దేశాల మధ్య ఇప్పటికే బలమైన రక్షణ, సాంకేతిక సహకారం కొనసాగుతుండగా, దానిని మరింత విస్తరించే దిశగా ఈ భేటీ కీలకంగా మారనుంది.పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పార్లమెంట్ అయిన కెనెసెట్‌ను సందర్శించి ప్రసంగించే అవకాశం ఉంది. ఇజ్రాయెల్‌లో నివసిస్తున్న వేలాది భారతీయులతో కూడా సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం. ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడమే ఈ పర్యటన లక్ష్యమని అధికార వర్గాలు వెల్లడించాయి.

## మహారాష్ట్ర స్వర్ణయుగం ఆవిష్కరణకు రాష్ట్రపతి పిలుపు




**నాగ్‌పూర్:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మహారాష్ట్రలోని నాగ్‌పూర్ నగరంలో విశ్వ శాంతి సరస్సు ప్రాంగణంలో నిర్వహించిన "ఐక్యత, విశ్వాసంతో మహారాష్ట్ర స్వర్ణయుగం" రాష్ట్ర స్థాయి ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని బ్రహ్మకుమారీస్ సంస్థ నిర్వహించింది. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని పేర్కొన్నారు. సమానత్వాన్ని ప్రోత్సహించడం, వివక్షను నిర్మూలించడం, సమాజ సేవలో భాగస్వామ్యం కావడం ద్వారా ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి సమర్థవంతంగా తోడ్పడగలరని తెలిపారు. చరిత్ర నుంచి స్ఫూర్తి పొందుతూ ఆధునిక సాంకేతిక శక్తిని, నైపుణ్యాభివృద్ధిని, ఆవిష్కరణలను వినియోగించుకుంటే మహారాష్ట్రతో పాటు భారతదేశాన్ని మరింత బలమైన, సుసంపన్నమైన రాష్ట్రంగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. సంకల్పంతో ముందుకు సాగితే అభివృద్ధి సాధ్యమని ఆమె అన్నారు. సమాజంలో ఐక్యత, పరస్పర విశ్వాసం పెంపొందించడం ద్వారానే శాశ్వత అభివృద్ధి సాధ్యమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆధ్యాత్మిక నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## కోళ్లు, గుడ్ల దిగుమతులపై సౌదీ సంపూర్ణ నిషేధం



**రియాద్:** అరబ్ దేశం సౌదీ కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం 40 దేశాల నుంచి కోళ్లు, గుడ్ల దిగుమతులపై సంపూర్ణ నిషేధం విధించింది. ప్రజారోగ్యం, ఆహార భద్రత అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సౌదీ అధికారులు వెల్లడించారు. నిషేధిత దేశాల జాబితాలో భారత్ కూడా ఉంది. ప్రపంచవ్యాప్తంగా వ్యాపిస్తున్న అంటువ్యాధులు, ఆరోగ్య పరిస్థితులను సమీక్షించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సౌదీ ఫుడ్ అండ్ డ్రగ్ అథారిటీ తెలిపింది. భారత్‌తో పాటు అఫ్గానిస్థాన్, చైనా, జర్మనీ, ఇండోనేసియా, యునైటెడ్ కింగ్డమ్, జపాన్, బంగ్లాదేశ్, నేపాల్ వంటి దేశాల నుంచి పౌల్ట్రీ, గుడ్ల దిగుమతులను తాత్కాలికంగా నిలిపివేసినట్లు పేర్కొంది. ఇవే కాకుండా మరో 16 దేశాల్లోని కొన్ని నిర్దిష్ట ప్రాంతాలపై పాక్షిక ఆంక్షలు విధించింది. ఆస్ట్రేలియా, అమెరికా, ఇటలీ, భూటాన్, ఫ్రాన్స్ వంటి దేశాలకు చెందిన కొన్ని ప్రాంతాల నుంచి దిగుమతులపై పరిమితులు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది.అయితే ఆహార భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా వేడి చేసి ప్రాసెస్ చేసిన పౌల్ట్రీ మాంసం మరియు సంబంధిత ఉత్పత్తులకు ఈ నిషేధం వర్తించబోదని సౌదీ అధికారులు తెలిపారు. తాజా నిర్ణయం అంతర్జాతీయ పౌల్ట్రీ వాణిజ్యంపై ప్రభావం చూపే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ కార్యాలయాలకు శాశ్వత భవనాలు



**హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్, ఉప విభాగాధికారి కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగడం సరికాదని, ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలనే దృష్టితో ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ కార్యాలయాల నిర్మాణానికి కార్యాచరణ రూపొందించామని చెప్పారు. మొదటి దశలో ప్రస్తుతం అద్దె భవనాల్లో నడుస్తున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఉప విభాగాధికారి కార్యాలయాలకు సకల వసతులతో కూడిన శాశ్వత భవనాలు నిర్మించాలని నిర్ణయించారు. రెండో దశలో శిథిలావస్థలో ఉన్న 170 కార్యాలయాలను పునర్నిర్మించాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్యాలయాలు ఒకే నమూనాలో, ప్రజలకు సులభంగా చేరుకునే విధంగా రూపకల్పన చేయాలని చర్చించారు. స్టాంపులు మరియు నమోదు శాఖలో ఆధునిక వసతులతో సమీకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. గచ్చిబౌలి, మేడ్చల్, పఠాన్ చెరువు ప్రాంతాల్లో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, గచ్చిబౌలి భవనం తుది దశలో ఉందని వెల్లడించారు.గత ప్రభుత్వం సరైన ప్రణాళిక లేకుండా మండలాలు విభజించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కొత్త మండలాలకు అవసరమైన సిబ్బందిని కేటాయించి సేవలను బలోపేతం చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. తక్కువ ఖర్చుతో వేగవంతమైన, పారదర్శక సేవలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

## హంతకులను అరెస్ట్ చేయాలి కేటీఆర్



**నాగర్‌కర్నూల్:** నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన దారుణ ఘటనలో మృతి చెందిన రెండు నెలల పసిపాప కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చిన ఆయన, పది లక్షల రూపాయలతో ఇల్లు కట్టిస్తామని ప్రకటించారు. తక్షణ సహాయంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్న వివిధ వర్గాల నాయకులు, కార్యకర్తలను కలిసి సంఘీభావం తెలిపారు. కుమ్మెరలో జరిగిన ఈ ఘటన తెలంగాణ సమాజం మొత్తం తలదించుకునేలా చేసిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పసిపాప హంతకులకు అండగా నిలబడే ప్రతి ఒక్కరూ దోషులేనని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అయినా, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ ఎవరైనా సరే హంతకులకు మద్దతు ఇవ్వడం పూర్తిగా తప్పని కేటీఆర్ అన్నారు. హంతకుడు ఎవరైనా, ఏ పార్టీకి చెందిన వారైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన ఎనిమిది మందిపై హత్యానేరం కింద కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు. బాధిత కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పసిపాపను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించి జైల్లో వేయాలని, అవసరమైతే ఉరిశిక్ష విధించాలని కేటీఆర్ స్పష్టం చేశారు.

## ఇజ్రాయెల్ పర్యటనకు ప్రధాని మోదీ





**న్యూఢిల్లీ:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటనకు బయల్దేరారు. రెండు రోజుల అధికారిక పర్యటన కోసం బుధవారం మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో ఇజ్రాయెల్‌కు ప్రయాణమయ్యారు. ప్రధానిగా ఇది ఆయన రెండో ఇజ్రాయెల్ పర్యటన కాగా, చివరిసారి 2017లో ఆయన అక్కడ పర్యటించారు. ఈ పర్యటనలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ద్వైపాక్షిక సమావేశం జరగనుంది. నెతన్యాహు ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగుతోంది. రక్షణ, వ్యవసాయం, అత్యాధునిక సాంకేతికత, వాణిజ్యం, పెట్టుబడులు, జల నిర్వహణ, సాంస్కృతిక మార్పిడి వంటి కీలక రంగాల్లో ఒప్పందాలు కుదరనున్నాయి. గాజా యుద్ధం, ప్రాంతీయ శాంతి స్థాపన వంటి అంశాలు కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. ప్రధాని మోదీ పర్యటనపై ఇజ్రాయెల్ మీడియా విస్తృత కవరేజ్ ఇస్తోంది. సాయంత్రం నాలుగు గంటల సమయంలో ప్రధాని మోదీ ఇజ్రాయెల్ చేరుకోనున్నారు. ఈ పర్యటనలో ఆయన ఇజ్రాయెల్ పార్లమెంట్ అయిన కెనెసెట్‌లో ప్రసంగించనున్నారు. అక్కడ ప్రసంగించడం ఆయనకు ఇదే మొదటిసారి. ఇజ్రాయెల్‌లో నివసిస్తున్న సుమారు 41 వేల మంది భారతీయులతో కూడా ప్రధాని సమావేశమయ్యే అవకాశం ఉంది. ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడమే ఈ పర్యటన లక్ష్యమని ప్రధానమంత్రి వెల్లడించారు.

# పదో తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు : ఎస్ఐ రాహుల్ రెడ్డి



**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి: 25(మన వార్త ప్రతినిధి)** మార్చి 2026 తేదీలు 25.02.2026 నుండి 18.03.2026 వరకు 1) రాచర్ల జూనియర్ కాలేజ్, 2) ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో ఉ. 09:00 నుండి మ. 12:00 వరకు పరీక్ష లు నిర్వహించబడనున్నాయి.పరీక్షా కేంద్రం చుట్టూ 200 మీటర్ల పరిధిలో నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయి.ఐదుగురు (5) లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపుగా చేరడం నిషేధం.తల్లిదండ్రులు, కోచింగ్ సెంటర్ ప్రతినిధులు, ఇతర అనధికార వ్యక్తులు అక్కడ తిరగడం నిషేధం.లౌడ్‌స్పీకర్లు, సౌండ్ సిస్టమ్‌లు లేదా శబ్దం కలిగించే పరికరాల వినియోగం నిషేధం.ఫోటోకాపీ/జిరాక్స్ షాపులు, ఇంటర్నెట్ సెంటర్లు మరియు మొబైల్ ద్వారా పరీక్షలకు సహాయం చేసే కార్యకలాపాలు పరీక్ష సమయాల్లో మూసివేయాలి.పై ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును. ఎస్సై రాహుల్ రెడ్డి, ఇలా అన్నారు ఈ రోజున ఎల్లారెడ్డిపేట యస్ ఐ రాహుల్ రెడ్డి , ఎల్లారెడ్డిపేట మండలం ఎమ్మార్వో,తో కలిసి రాచర్ల జూనియర్ కాలేజీని పరిశీలించినారు.ప్రజలు సహకరించి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖకు తోడ్పడవలసిందిగా ఎస్ఐ రాహుల్ రెడ్డి అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాజన్నసిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసి



**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి :25 (మన వార్తా ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగన్న, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి,మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు, మాజీ ఫాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి,సర్పంచ్ అందే శుభాష్, నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ నిండు నూరేళ్లు పిల్లాపాపలతో చల్లగా ఉండాలంటూ నూతన వధూవరులను ఆశీర్వదించారు ఇట్టి కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## పసికందును చిదిమేసిన రెడ్డిల అహంకారానికి కొవ్వొత్తులతో ధర్పల్లిలో నిరసన సెగ

**-రాక్షస పాలన పై మండిపడ్డ యువతరం...**

**-కారకులైన వారిపై చట్టం కఠినంగా శిక్షించాలి బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి...**



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 25**నాగర్ కర్నూల్ జిల్లాలో గత నాలుగు రోజుల క్రితం జాతరలో దేవుడు దర్శనం కు వెళ్లిన రజకుల కులానికి చెందిన కుటుంబాన్ని అగ్రకులాలకు చెందిన రెడ్డి వర్గం దాడి చేయడంతో రెండు నెల పాప తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో మరణించింది. దాడిని నిరసిస్తూ చనిపోయిన పాపకు నివాళులు అర్పిస్తూ ధర్పల్లి మండల కేంద్రంలో మంగళవారం రాత్రి గాంధీ విగ్రహం దగ్గర కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం వి బాలయ్య, సంబెటి సుమన్ లోలం గంగారెడ్డి మాట్లాడుతూ... అడుగడుగునా చిన్నా చితక తేడా లేకుండా బడుగు బలహీనవర్గాల మా ఆడబిడ్డలు మాన,ప్రాణాలను రాబందుల చేతుల్లో కోల్పోతూ పుడమి తల్లికి ఆహుతి అవుతున్నారని అన్నారు. గల్లీలలో మొదలైన ఈ నిరసన సెగ ఢిల్లీ వరకు వినిపించాలని అన్నారు. బడుగు బలహీన వర్గాల జోలికొస్తే అగ్రకులాలకు వెన్నులో వణుకు పుట్టేలా తెగించి ముందుకు కదలాలని అన్నారు. ఎక్కడో జరిగిన సంఘటనలు మాకెందుకు అనడం మానేసి ఎక్కడ అన్యాయం జరుగుతుందో అక్కడి నుండే ప్రశ్నించడం మొదలుపెట్టాలని అన్నారు. అప్పుడే ప్రజాస్వామ్యక దేశంలో ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు.100 నెంబర్ ఫోన్ చేస్తే ఫోన్ చేసిన నాలుగు గంటల తర్వాత పోలీసులు జోక్యం చేసుకొని ఆసుపత్రికి పాపను తరలించి వైద్యం చేపిస్తే రెండు రోజుల తర్వాత పాప కన్నుమూసింది. మా కుటుంబానికి అన్యాయం జరిగింది మాపై దాడి చేశారు. మా పాప చనిపోయింది అని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే అక్కడి పోలీసులు స్పందించకుండా దాడి చేసిన వారిని అరెస్టు చేయకుండా కాలయాపన చేశారు.అగ్రకులాల వారు వెనుకబడిన తరగతుల రజకుల కుటుంబం పై దాడికి దిగడం అంటే రెడ్డి ల పరిపాలన కొనసాగుతుంది. అని అహంకార ధోరణితో దాడికి పాల్పడ్డారు. ఆనాడు భూస్వాములు గ్రామంలో ఏ విధంగా దాడులు చేశారు.ఈ రోజున కూడా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి సపోర్ట్ చూసుకొని బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రజలపై రాష్ట్రంలో ఏదో ఒకచోట నిత్యం దాడులు జరుగుతున్నాయి. దాడికి పాల్పడిన గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మరియు అతని అనుచరుల్ని 8 మందిని అరెస్టు చేసి రిమాండ్ చేసి వారిని బహిరంగంగా ఉరితీయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెలిమెల నవీన్, నారాయణ, వడ్ల మురళి, రజక కులస్తులు మహిపాల్ రావుట్ల ప్రశాంత్, హన్నాజిపేట్ రాజేందర్, గాయకుడు ధర్పల్లి సాయికుమార్, రవీందర్ గౌడ మైపాల్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దుబాయిలో తప్పిపోయిన నారాయణపురం గ్రామ వాసి



**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి :25( మన వార్తా ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపురం గ్రామానికి, చెందిన లింగాల శ్రీనివాస్ గౌడ్, (45) దుబాయ్ లో తప్పిపోయినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు, వివరాల్లోకి వెళితే శ్రీనివాస్ గౌడ్ బ్రతుకుతెరువురీత్యా దుబాయ్ లోని "110 మార్కెట్ చైనా క్యాంప్ సొల్యూషన్ ఇన్వెస్టిగేషన్ ఎల్.ఎల్.సి కంపెనీ లో పెయింటర్ గా పది రోజుల క్రితం దుబాయ్ వెళ్ళినాడు, కంపెనీవారు ఏర్పోర్ట్ నుంచి తనను తీసుకువెళ్లి క్యాంపులో ఉంచినారు. అదే రోజు కుటుంబ సభ్యులకు శ్రీనివాస్ గౌడ్, ఫోన్ చేసి నన్ను కంపెనీ వాళు రిసీవ్ చేసుకుని క్యాంప్లో ఉంచారని తన భార్య సునీత,కు తెలిపాడు. నిన్నటి రోజున తన భార్యకు వేరే వాళ్ళ ఫోన్ నెంబర్ తో ఫోన్ చేసి నేను దుబాయి లో తప్పిపోయానని ప్రస్తుతం కంపెనీలో లేను అని నేను ఎక్కడ ఉన్నానో నాకు తెలియడం లేదని తెలిపాడు. అదే నంబర్కు కుటుంబ సభ్యులు మరల ఫోన్ చేయగా శ్రీనివాస్ గౌడ్, ఫోన్ చేసుకుంటాను అంటే తనకు ఫోన్ ఇచ్చామని తప్పిపోయిన విషయం మాకు చెప్పలేదని అతను ప్రస్తుతం మా దగ్గర లేడు అని తెలిపారు. కుటుంబ సభ్యులు తన భర్త ఆచూకీ కనిపెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని నాయకులను అధికారులను వేడుకుంటుంది, దుబాయ్ లో ఇండియా ఎంబసీ వాళ్లు తన భర్త ఆచూకీ కనిపెట్టి తనను క్షేమంగా ఇండియాకు పంపించాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు

## రాచర్ల గొల్లపల్లి లో సాత్విక్ రాజ్ జ్యూస్ పాయింట్ ప్రారంభోత్సం చేసిన సర్పంచ్ కొండ రమేష్ గౌడ్



**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి: 25 (మన వార్తా ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని ఈరోజు 32, సిరిధాన్యల మల్టీ జావా, మజ్జిగ, సెంటర్ను సర్పంచ్ కొండ రమేష్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఇట్టి జావా మజ్జిగ దుకాణాన్ని ఓపెనింగ్ చేయడం జరిగినది ఈ కార్యక్రమం లో రాజు, సంకే దయాకర్, సంకే రాజయ్య, పాటి దేవయ్య,9 వార్డు నెంబర్ పాశంహరీష్, వంగల దేవయ్య, బడే పవన్, గడ్డమీది సాయి, చంద్ పాశం, అశోక్, ఎండీ షాదుల,పాశం ప్రశాంత్, ల్యాగల సుధాకర్, రామస్వామి, రాజు,తదితరులు పాల్గొన్నారు ఆరోగ్యానికి ఈ జావా మంచిది అని అదేవిధంగా వేసవి కాలంలో మజ్జిగ తాగడం ద్వారా వడదెబ్బ నుంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, ఇలా అన్నారు

## ఎల్లారెడ్డిపేట బొప్పాపూర్ హరిదాస్ నగర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం



**మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సాబేర బేగం గౌస్ ప్రారంభించారు** ఎల్లారెడ్డిపేట రాచర్ల బొప్పాపూర్ హరిదాస్ నగర్ గ్రామాలలో, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఇంటి గృహప్రవేశాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సాబేర బేగం గౌస్ తో ఎమ్మార్వో సుజాత , ఎంపీడీవో సత్తయ్య, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నర్సింలు, ఉప సర్పంచ్ బందరపు బాల్రెడ్డి, బొప్పాపూర్ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి, ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి,సర్పంచుల పోరా అధ్యక్షులు దొమ్మటి నరసయ్య, హరిదాస్ నగర్ సర్పంచ్ చిర్రామ్ నాగరాజు, రాజన్నపేట సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, ఎల్లారెడ్డిపేట పట్టణ అధ్యక్షులు చిన్ని బాబు, ఏఎంసి డైరెక్టర్లు మెండే శ్రీనివాస్, కిష్టారెడ్డి, ఎల్లారెడ్డిపేట వార్డ్ మెంబర్లు, బొప్పాపూర్ వార్డ్ మెంబర్లు, సీనియర్ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి, గుర్రాల రాజిరెడ్డి, గుర్రపు రాములు, బుచ్చ గౌడ్, కొండాపురం శ్రీనివాస్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నమాసన్ పల్లి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించిన పశు వైద్య అధికారులు



**రాయపోల్ ఫిబ్రవరి 25 మన వార్త:** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని చిన్న మాసాన్ పల్లి గ్రామంలో బుధవారం గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ సంయుక్తంగా ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రేకుల నరసింహారెడ్డి ప్రారంభించారు. డాక్టర్ సయ్యద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు, గర్భ నిర్ధారణ పరీక్షలు, సాధారణ చికిత్సలు అందించడంతో పాటు దూడలకు నట్టల నివారణ మందులు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలు, గోపాలమిత్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేవివో జస్పాల్ సింగ్, ఓఎస్ నరేష్, గోపాలమిత్ర సూపర్వైజర్ భాస్కర్ గౌడ్, గోపాలమిత్రలు ఫయాజ్, పాడి రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఖమ్మంపాడులో ఛాతి వైద్య శిభిరం




**-ఆరోగ్యశాఖ ద్వారా ఉచిత డిజిటల్ ఎక్స్ రే తీయబడును...**

**-పీహెచ్ సీ వైద్య లు డాక్టర్ పృథ్వీ, సి హెచ్ ఓ వెంకటేశ్వర్లు...**

**మధిర,ఫిబ్రవరి25( మన వార్త)**మధిర మండలం, ఖమ్మంపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం సర్పంచ్ బట్టా అంజనబాబు, ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదికారి డాక్టర్ డి రామారావు ఆదేశాల మేరకు జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు డిప్యూటీ డీ ఎమ్ హెచ్ ఓ డాక్టర్ వేణు మాధవరావుల ఆధ్వర్యంలో గురువారం ఉదయం 9 గంటలకు ఉచిత ఛాతి ఎక్స్ రే, లంగ్స్ పని తీరు రిజల్ట్ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయటం జరుగుతుందని డాక్టర్ పృథ్వీ రాజ్ నాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు తెలియపరిచినారు.ఈ సందర్భంగా డాక్టర్ పృథ్వీ మాట్లాడుతూ ఎవరి కైనా దగ్గు, ఆయాసం, రొప్పు, అస్తమా లాంటివి ఉండి గతం లో కరోనా వల్ల దీర్ఘకాలిక దగ్గు సమస్యలు ఉన్నవారు ఛాతి నొప్పి, జ్వరం ఆకలి మంద గించటం పలు సమస్యలు ఉన్నవారు తమ ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ తీసుకొని ఈ క్యాంపుకు హాజరై, ఈ ఉచిత డిజిటల్ ఎక్స్ రే క్యాంప్ ద్వారా ఉచిత వైద్యం పొందవచ్చు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం గ్రామంలో ఐకేపీ, అంగన్వాడీ జిపి సిబ్బంది ఆరోగ్య సిబ్బంది పాల్గొని ఎక్కువ మంది ప్రజలు క్యాంపుకు హాజరయ్యే విధంగా చూడాలి అని వారు అన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష ప్రారంభం...



**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం (మానవార్థ ప్రతినిధి) ఫిబ్రవరి 25:**ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కొత్తగూడెం సెంటర్‌లో సందడి కొత్తగూడెంజూనియర్ కళాశాల ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయి. విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి పరీక్షా కేంద్రానికి పెద్ద సంఖ్యలో చేరుకున్నారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ముందుగానే సెంటర్‌కు చేరుకుని హాల్ టికెట్లు పరిశీలించుకున్నారు. అధికారులు పరీక్షలు సక్రమంగా, నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరవుతుండగా, తల్లిదండ్రులు తమ పిల్లలకు ధైర్యం చెబుతూ సెంటర్ వెలుపల వేచి ఉన్నారు.

## పీఎం సంసద్ క్రీడా మహోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**-అసెంబ్లీ నుంచి పార్లమెంటు స్థాయికి క్రీడా పోటీలు...**

**-బిజెపి బెజ్జంకి మండలం సోషల్ మీడియా కన్వీనర్ దొడ్ల ప్రశాంత్.....**

**బెజ్జంకి,ఫిబ్రవరి 25(మన వార్త ప్రతినిధి )**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రేరణతో నిర్వహిస్తున్న పీఎం సంసద్ క్రీడ మహోత్సవాన్ని సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని బెజ్జంకి మండలం బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ దొడ్ల ప్రశాంత్ పిలుపునిచ్చారు బుధవారం బెజ్జంకి లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో దొడ్ల ప్రశాంత్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో మార్చి1 నుండి మూడు వరకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు అనంతరం మార్చి 5 నుండి 7 వరకు పార్లమెంటు స్థాయిలో మహా క్రీడోత్సవం జరుగుతుందని వివరించారు కబడ్డీ, వాలీబాల్, హాకీ , కోకో , తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించబడుతాయని పేర్కొన్నారు మానకొండూరు నియోజకవర్గం లో జరిగే అసెంబ్లీ స్థాయి పోటీల్లో విజేతలు రన్నర్ ఆఫ్ జట్లు పార్లమెంటు స్థాయి పోటీలకు హర్షత సాధిస్తాయని చెప్పారు విజేతలకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేయ నున్నట్లు వెల్లడించారు బెజ్జంకి మండలానికి చెందిన క్రీడాకారులు ఫిబ్రవరి 25 నుండి 27 వరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు నమోదు కోసం మండల బిజెపి నాయకులను సంప్రదించాలని కోరారు. బెజ్జంకి మండల పరిధిలోని ఆయా గ్రామాల యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.

# గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ



**-తంగళ్లపల్లి గ్రామ సర్పంచ్ బోయిని సంపత్...**

**కోహెడ, ఫిబ్రవరి 25( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని తంగళ్లపల్లి గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత మెగా వైద్య శిబిరం ను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని దాదాపు 20 వేల రూపాయల మందులు 250 మందికి ఉచితంగా బీపీ షుగర్ పరీక్షలు చేసి ఇవ్వడం జరిగిందని గ్రామ సర్పంచ్ బోయిని సంపత్ తెలిపారు.ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామ పంచాయితీ నూతన పాలక వర్గానికి హాస్పిటల్ యాజమాన్యం సర్పంచ్ కనగండ్ల శ్రీనివాస్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు జయంత్ ఎంబిబిఎస్ , సాయి శ్రీ ఎం ఎస్ ఓబిజీ , గైనకాలజిస్ట్ అధ్వర్యంలో పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరివేద లక్ష్మణ్ వార్డు సభ్యులు పడాల రజని, ఎగుర్ల ఐలేష్, ఎంద్రి రమేశ్, పొదిల సంధ్య, చెప్యాల భారతి, కొత్తూరు లక్ష్మి, మౌటం శ్రీనివాస్, చుంచు సుమన్, ద్యాగల శేఖర్, యాటెల్లి మౌనిక, చుక్క లీలా, పంచాయతీ కార్యదర్శి మేడి రమేశ్, కారోబార్ వేణు, కోహెడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పులి రాజు, పాము శ్రీకాంత్, ముప్పిడి శ్రీనివాస్ రెడ్డి, పిల్లి సత్యనారాయణ, పిల్లి నర్సయ్య, చుంచు శ్రీనివాస్, మహమ్మద్ అబ్దుల్ రఫీ, దురిశెట్టి నరసింహా రెడ్డి, శ్రీరాముల రాజయ్య, చామంతుల తిరుపతి, పిల్లి సంపత్ కుమార్, కొత్తూరు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండు నెలల బాలికపై దాడి చేసి చంపిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

**-బాధిత కుటుంబానికి న్యాయం చేయాలనిడిమాండ్ చేసిన...**

**-రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ సెక్రెటరీ గౌరీ గారి పరుశురాములు....**



**రాయపోల్,ఫిబ్రవరి 25 (మన వార్త ):**నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతర సందర్భంగా జరిగిన ఘటనలో రజక కులానికి చెందిన రెండు నెలల పసికందు మృతి చెందడం పట్ల సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ సెక్రటరీ గౌరీ గారి పరశురాములు మాట్లాడుతూ రెండు నెలల బాలిక మృతికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని,కుల అహంకారంతో జరిగిన ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు గౌరీ గారి పరశురాములు అన్నారు.బాధిత కుటుంబంపై జరిగిన దాడిని పూర్తిస్థాయిలో విచారించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని,వారికి తగిన న్యాయం చేయాలని ఆయన డిమాండ్

## సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్...



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను బుధవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య , జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ హాజరయ్యారు. ముందుగా జయంతి వేడుకల సందర్భంగా బోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఏర్పాటుచేసిన సమావేశం పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదరపు కలెక్టర్ భాస్కరరావు , ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి , ఆర్డీవో కృష్ణ రెడ్డి , డీఆర్డీఓ నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ బోధనలు సమాజానికి మార్గ దర్శకమని , బంజరాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహరాజ్ అన్నారు. గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలను కాపాడిన మహానియడు , గిరిజనులను అహింస వైపు నడిపిన మహనీయుడు సేవ సత్యం సమానత్వం విలువలను బోధిస్తూ బంజరాల ఐక్యతకు సేవాలాల్ కృషి చేశారన్నారు.

## ఎంఎస్ఎన్ ఫార్మా కంపెనీలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన ఎస్సై.....



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 25 ( మన వార్త ప్రతినిధి)** మద్యం సేవించి వాహనాలు నడపరాదనీ వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించాలని ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ వాహనాలను నడిపించాలని చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా చిన్న శంకరంపేట మండలం చందంపేట గ్రామ శివారులోని ఎన్ఎస్ఎన్ ఫార్మా కంపెనీలో కార్మికులకు అరైవ్ అలైవ్ కార్యక్రమం లో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడిపితే పదివేల రూపాయల జరిమానా విధించే విధంగా జీవో రావడం జరుగుతుందని, వాహనాలు నడిపే సమయంలో తన కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని నడపాలని, రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం మొత్తం నీటి పాలవుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానికరిస్తాయి నారాయణ గౌడ్ తో పాటు పోలీస్ సిబ్బంది, ఎంఎస్ఎన్ ఫార్మా పరిశ్రమ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని మట్టికరిపించిన ఘటన

**-నిందితులను కఠినంగా శిక్షించాలి...**

**-అంబేద్కర్ సంఘం ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు అంబాలసుమన్ ....**

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 25 మన వార్త ప్రతినిధి** చిన్నారి మృతికి కారుకులైన వారిని వెంటనే శిక్షించాలని



అంబేద్కర్ సంఘం ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల సుమన్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగూర్ కర్నూలు జిల్లా కుమ్మెర మల్లికార్జున స్వామి జాతరలో జరిగిన ఈ దారుణ ఘటన మానవత్వాన్ని మట్టికరిపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలల పసిపాప మృతికి కారణమైన వారిని ఎంతటి ప్రభావశీలులైనా సరే చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.బాధిత కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని అన్నారు. పోలీసులు వెంటనే స్పందించి నిందితులను అరెస్టు చేసి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఇలాంటి అమానుష ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## శివాజీ విగ్రహ ప్రతిష్ఠకు భూమిపూజ..

**-ఆరె కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన కార్యక్రమం...**

**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 25 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని కేశన్నపల్లె గ్రామంలో




శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు ఆరె కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు.ప్రత్యేక పూజలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.సంఘ అధ్యక్షుడు వజ్జపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వజ్జపల్లి హనుమంతు,వడిజ అనిల్,ప్రధాన కార్యదర్శి వడిజ రాజు,కార్యదర్శి శ్రీనివాన్,కోశాధికారి శ్రీనివాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పోతరాజు చంటి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తోడ్పడేలా ప్రతి కార్యక్రమాన్ని ఐక్యంగా నిర్వహించుకోవాలని సూచించారు.ఉప సర్పంచ్ వజ్జపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ శివాజీ విగ్రహ ప్రతిష్ఠ ద్వారా యువతలో దేశభక్తి,సామాజిక చైతన్యం పెంపొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కుల పెద్దలు వజ్జపల్లి నర్సింగరావు,వజ్జపల్లి సంజీవరావు,వజ్జపల్లి సత్తయ్య,వజ్జపల్లి రాజమల్లయ్య,వజ్జపల్లి హనుమంతు,వజ్జపల్లి బాల్ రెడ్డి,వజ్జపల్లి రాజిరెడ్డి,వజ్జపల్లి రమేష్,వజ్జపల్లి హరీష్,వజ్జపల్లి మహేందర్,వడిజ అఖిల్,వడిజ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ లో భారీ చేరికలు...



**చిన్న శంకరం పేట ఫిబ్రవరి 25 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండలంలో బి ఆర్ ఎస్ కు భారీ శాఖ తగులుతుంది మండలంలోని రోజు ఒక గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయి నేడు శాలిపేట గ్రామానికి చెందిన సర్పంచ్ నారాయణతో పాటు సుమారు 40 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు, పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా సర్పంచ్ నారాయణ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గం లో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ చేపడుతున్న అభివృద్ధి పనులకు, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనశీపల్లి రోహిత్ తోనే సాధ్యమనే ఉద్దేశంతో పార్టీలో చేరడం జరుగుతుందని ఆయన తెలిపారు, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు పనిచేస్తామని, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని పార్టీ ఇచ్చిన పనులు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని పరిశీలించిన అదనపు కలెక్టర్...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25** ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు. బుధవారం రోజు ఆలేరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆలేరులో జరుగుతున్న ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్ష నిర్వహణను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సందర్శించి , ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. విద్యార్థులు భయందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష వ్రాయలన్నారు. విద్యార్థులు పరీక్షకు ఎంత మంది హాజరయ్యారని సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు , తాగునీటి వసతి , మెడికల్ సిబ్బంది యొక్క పనితీరును పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించి పరీక్ష పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వీకే ఫిట్నెస్ జిమ్ ను ప్రారంభించిన సర్పంచ్...



**చేగుంట ఫిబ్రవరి 25 ( మన వార్త ప్రతినిధి)** చేగుంట మండల కేంద్రంలోని వీకే ఫిట్నెస్ జిమ్ ను సర్పంచ్ స్రవంతి సతీష్ తో పాటు ఉపసర్పంచ్ రఫిక్ ప్రారంభించారు, వేద పండితులు రాఘవేంద్ర శర్మ మంత్రోచ్చరణల మధ్య ప్రారంభించారు, ఈ సందర్భంగా వీ కే ఫిట్నెస్ జిమ్ యాజమాన్యం అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు, వారు మాట్లాడుతూ ప్రస్తుతరంలో ఆరోగ్యం మహాభాగ్యమని ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం తప్పనిసరి అని వారు తెలిపారు, వ్యక్తి నిత్యజీవితంలో బిజీగా ఉండడంవల్ల వ్యాయామం చేయకపోవడంతో ఏదో ఒక రోగాల బారిన పడి ఇబ్బందులు పడే పరిస్థితులు ఉన్నాయని, ప్రతినిత్యం వ్యాయామం చేస్తే ఆరోగ్య సమస్యలు అనేటివి రావని ఆరోగ్యంగా ఉంటే మనిషికి అన్ని ఉన్నట్టేనని యువత చెడు మార్గాలకు పోకుండా వ్యాయామశాలలో వ్యాయామం చేయాలని వారు సూచించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్రవంతి సతీష్ ఉప సర్పంచ్ రఫిక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు స్టాలిన్ నర్సింలు, బోనాల సర్పంచ్ నాగులు, ఇబ్రహీంపూర్ ఉపసర్పంచ్ చౌదరి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మహేష్, వీకే ఫిట్నెస్ జిమ్ యాజమాన్యం ప్రవీణ్ కుమార్, వినోద్ కుమార్, ప్రశాంత్ కుమార్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన సర్పంచ్ స్రవంతి సతీష్...



**చేగుంట ఫిబ్రవరి 25 ( మన వార్త ప్రతినిధి )** చేగుంట గ్రామ పంచాయతీ పరిధిలోని 3వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వార్డు సభ్యులు చిట్టబోయిన శ్రీ రమణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయి. ఇందులో భాగంగా వార్డులో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ నేడు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులోని మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఈ డ్రైనేజీ పనులను చేపట్టినట్లు, గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు, గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనులు చేపట్టడం జరుగుతుందని గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్రవంతి సతీష్ తో పాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులు వంశీ, శివలక్ష్మి, సాయిబాబా, రవి, మౌనిక, నాగరాణి, ఉదయ్ రాజ్, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు ముగ్గురు విద్యార్థులు గైర్హాజర్ ...

**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 25 (మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేటి నుండి నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి




అవాంఛనీయ సంఘటన జరగకుండా స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ బందోబస్తు ఏర్పాటు చేశారు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేశారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ మోడల్ కళాశాల తో పాటు జూనియర్ కళాశాల విద్యార్థులు 337 మంది విద్యార్థులు నేడు పరీక్షకు హాజరు కావలసి ఉండగా ముగ్గురు విద్యార్థులు గైర్ హాజరయ్యారు, పరీక్ష కేంద్రానికి చేరుకున్న విద్యార్థులకు తనిఖీలు నిర్వహించి పరీక్ష కేంద్రానికి పంపించారు హాల్ టికెట్ నెంబర్ చూస్తూ వారికి కేటాయించిన రూములను అధికారులు చూపించడం జరిగింది ఈ తనికిలలో తహసిల్దార్ మాలతి పాల్గొన్నారు,ఈ సందర్భంగా తహశీల్దార్ మాలతి మాట్లాడుతూ చిన్న శంకరంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 337 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని వారికి సంబంధించిన అన్ని మౌలికవసతులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# కాలువ కోసం జోలె పట్టిన రైతులు

**-16 రోజుల దీక్షకు స్పందన లేక మండల కేంద్రంలో బిక్షాటన..**

**ఇల్లంతకుంట, ఫిబ్రవరి 25 (మన వార్త ప్రతినిధి):**కాలువ కోసం కడుపు మాడ్చుకుని 16 రోజులుగా దీక్ష చేస్తున్నా పట్టించుకునే వారు లేరా..? అధికార యంత్రాంగం చెవిటి వేషం వేస్తే రైతులు ఇంకేం చేయాలి..? ఇదే



ప్రశ్నతో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో రైతులు వినూత్న నిరసనకు దిగారు. మండలంలోని పెద్ద లింగాపూర్ సమీపంలో ఎల్ఎం-6 కాలువ నిర్మాణం చేపట్టాలని 12 గ్రామాల రైతులు గత 16 రోజులుగా రిలే నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. అయినా ప్రభుత్వం,పాలకపక్షం,అధికారులు ఎలాంటి హామీ ఇవ్వకపోవడంతో రైతుల ఆవేదన ఆగ్రహంగా మారింది. దీంతో మంగళవారం మండల కేంద్రంలో రైతులు మెడలో జోలె వేసుకుని బిక్షాటన చేపట్టారు. దుకాణాలు,ఇంటింటా,కార్యాలయాలు తిరుగుతూ "కాలువ కోసం సహాయం చేయండి" అంటూ ప్రజలను కోరారు. ప్రభుత్వం నిధులు ఇవ్వకపోతే ప్రజలే మా ఆధారం అని రైతులు పేర్కొన్నారు. బిక్షాటన ద్వారా సేకరించిన డబ్బులతోనే కాలువ పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది రైతులు పాల్గొన్నారు. 16 రోజుల దీక్షకు స్పందన రాకపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# యాప్ ద్వారా బుక్ చేసుకుంటేనే యూరియా ఇస్తాం...



**-మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్....**

**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 25 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలంలో ఎరువుల కోసం రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నప్పటికీ ఈ యాప్ ద్వారానే ఎరువులు అందించడం జరుగుతుంది . కొంతమంది రైతులకు స్మార్ట్ ఫోన్లు లేక చిన్న ఫోన్లు ఉండడంతో ఓటీపీ చెప్పరాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వ్యవసాయ శాఖ అధికారులు రైతులు ఇబ్బందుల దృష్టిలో పెట్టుకొని వారి మొబైల్ ద్వారా యాప్ లో రైతుల వివరాలు నమోదు చేసి ఎరువులను అందజేస్తున్నారు, ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి లక్ష్మీప్రవీణ్ మాట్లాడుతూ చిన్న శంకరంపేట మండలంలోని రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంటుందని ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని నేడు మదూర్ సొసైటీ మరియు గవలపల్లి లోని రామలింగేశ్వర ఫర్టిలైజర్ దుకాణానికి ఒక్క వెయ్యి 43 యూరియా బస్తాలు రావడం జరిగిందని రైతులు తమ పాసుబుక్కులకు లింక్ అయినటువంటి మొబైల్ యాప్ ద్వారా బుక్ చేస్తే ఓటిపి రావడం జరుగుతుందని వచ్చిన ఓటీపీని ఆన్లైన్ చేస్తేనే యూరియా సంచులు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు యాప్ సమస్య వచ్చినా మొబైల్ సమస్య వచ్చిన అధికారుల మొబైల్ ద్వారా యూరియా బుక్ చేసి అందివ్వడం జరుగుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి లక్ష్మీప్రవీణ్ తో పాటు మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రైతులు పాల్గొన్నారు

# మహిళా సమైక్య భవనానికి భూమి పూజ చేసిన సర్పంచ్ చంద్రశేఖర్...



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 25 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండల కేంద్రంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి స్థానిక సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్ పాలకవర్గ సభ్యులు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న శంకరంపేట అభివృద్ధికి అన్ని విధాల తోడ్పడతానని గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్, వార్డు సభ్యులు పోగుల రాజు, ఆకాష్ గౌడ్, జాల సునీల్, తోపాటు జాకీర్, వెంకట్ గౌడ్, శ్రీమాన్, వివోఏ లు స్వప్న, చైతన్య, వివోఓబి లు స్వరూప, స్రవంతి, స్వయం సహాయక సంఘ మహిళలు చంద్రకళ, కళావతి, విజయ, శామీమ్,, కనకవ్వ తదితరులు పాల్గొన్నారు.

# హనుమంత వాహనంపై శ్రీరాముడిగా లక్ష్మీ నరసింహుడు...

**-గజవాహనంపై ఊరేగిన నరసింహస్వామి...**

**-లక్ష్మీ నరసింహ స్వామి అండాలమ్మల తిరు కళ్యాణ మహోత్సవం. ..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25** తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రోజు ఉదయం శ్రీ స్వామివారి



ఆలయంలో నిత్యారాధనల అనంతరం శ్రీ స్వామి వారిని శ్రీరామ అలంకారంగా కావించి హనుమంత వాహన సేవలు అలంకరించి భక్తుల దర్శనార్థం తిరువీధులలో ఊరేగింపు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను శ్రీ పాంచరాత్రాగమ శాస్త్రాను సారం ఆలయ ప్రధానార్చకులు , ఉప ప్రధాన అర్చకులు , యజ్ఞాచార్యులు , వేద పండితులు , అర్చక బృందం , పారాయణికులు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కార్యనిర్వాహణ అధికారి జె. భవాని శంకర్ , ఆలయ అనువంశీక ధర్మకర్త బి నరసింహమూర్తి , జిల్లా అధికారిని కలెక్టర్ హనుమంతరావు , ఉప కార్యానిర్వాహణ అధికారి , సహాయ కార్య నిర్వహణ అధికారులు , పర్యవేక్షకులు , ఉద్యోగ సిబ్బంది , భక్తులు పాల్గొని శ్రీవారిని దర్శించు కున్నారు. ఉత్సవాల దేవుడిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవము ఎన్నో ప్రత్యేకతలను కలిగి ఉంది. కళ్యాణమంటే ఆనందకరకమని లోకాల్ని భగవంతుడి యొక్క కళ్యాణ వేడుకలను వీక్షించి స్పర్శించి తరించుట ప్రసిద్ధమైంది. జగదానందమును కలిగించ మని దేవతలందరిని సపరివారంగా కళ్యాణ మహోత్సవానికి విచ్చేసి భక్తకోటిని ఆశీర్వదింప జేయమని ఆయా దేవతలను ఆహ్వానించి వారి శుభాశీస్సులు ఈ లోకానికి అందింపజేయుట మొదలగు అనేకములైన పుణ్య ఫలములు ఈ కళ్యాణ వేడుకలో దర్శింప వచ్చును. కళ్యాణ మహోత్సవంలో కళ్యాణమూర్తులు అయిన శ్రీ స్వామివారిని అమ్మవారిని దర్శించిన ముక్తి కరత లామలకమని భక్తకోటి విశ్వసించుట తమ మొక్కు కళ్యాణమును నిర్వహించు కొనుట అనాదిగా కొన సాగుతున్నది. శ్రీ స్వామి అమ్మవారల గోత్ర ప్రవరలు అచ్చుత సౌభాగ్య గోత్రములని వాటి వలన లోకంలోని సమస్త ప్రాణకోటి ప్రకృతి మండలం పులికరింప చేస్తుంది. సాయంత్రం శ్రీ స్వామివారి ఆలయంలో నిత్యారాధన అనంతరం రాత్రి శ్రీ స్వామి వారిని గజవాహన సేవలో శ్రీ స్వామివారిని అమ్మవారిని అలంకరించి బ్రహ్మోత్సవ తిరు కళ్యాణ మహోత్సవమును ఆలయ ప్రధాన అర్చకులు , ఉప ప్రధాన అర్చకులు , యజ్ఞా చార్యులు , వేద పండితులు , అర్చక బృందం , పారాయణికులు అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు ఈ వేడుకలలో ప్రజా ప్రతినిధులు , ప్రభుత్వ అధికారులు , ఆలయ అధికారులు , ఉద్యోగ సిబ్బంది , భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులతో పనులు - ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు?....



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 25 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండలం అంబాజీపేట ప్రాథమిక పాఠశాలలో పాఠశాల భవనం పై ఉన్న నీటిని విద్యార్థులు తొలగించారు భవనంపై ఎక్కడానికి మెట్లు లేకున్నా ఒక నిచ్చెన సహాయంతో భవనంపై ఎక్కిన విద్యార్థులు నీటిని తొలగించి భవనంపై శుభ్రం చేశారు, భవనం పైకి వెళ్లడానికి మెట్లు లేకపోవడంతో పాటు నిచ్చెన సాయంతో విద్యార్థులను భవనంపైకి వెళ్లి నీటిని తొలగిస్తూ శుభ్రం చేస్తున్న విషయాన్ని గమనించిన స్థానికులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు, పాఠశాల భవనం పైకి వెళ్లడానికి మెట్లు లేక నిచ్చెన సాయంతో వెళ్లడం తోపాటు భవనం పై శుభ్రం చేయడం విద్యార్థులతో చేయించడం ఎంతవరకు సమంజసం అని భవనం పై నుండి విద్యార్థులు కిందికి దిగే సమయంలో కానీ లేదా శుభ్రం చేస్తున్న సమయంలో కానీ ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని వారు ప్రశ్నించారు, ఈ విషయంపై స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ ను వివరణ కోరగా విద్యార్థులు భవనం పైకి వెళ్ళింది మాకు తెలవదని మేము విద్యార్థులకు ఎలాంటి పనులు చెప్పమని మాకు చెప్పకుండానే భవనం పైకి వెళ్లి పనులు చేయడం జరిగిందని గమనించి విద్యార్థులను కిందికి రమ్మనడం జరిగిందని తెలిపారు.

# జీవితంపై విరక్తి చెంది యువకుడు ఆత్మహత్య



**కొడిమ్యాల:ఫిబ్రవరి 25 మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల మండలం ధమ్మయ్యపేట గ్రామానికి చెందిన బోయిని లక్ష్మి భర్త రత్నాకర్, ముదిరాజ్ అనునామే కుమారుడు మృతుడు బోయిని సాయికుమార్ 22,ముదిరాజ్ అనునతడు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు మరియు సరైన ఉపాధి లేకపోవడం వల్ల జీవితంపై విసుగు చెంది తన అమ్మమ్మ ఇంటి వెనుక ఉన్న చెక్క షెడ్‌కు తెల్లరంగు ధోతితో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు అని మృతుడు తల్లి గారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సందీప్, ఎస్ఐ, కొడిమ్యాల్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం




**ఎల్కతుర్తి ఫిబ్రవరి 25 మనవార్త ప్రతినిధి** నరేంద్ర మోడీ ప్రేరణతో నిర్వహిస్తున్న ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం 2025-26 లో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో హుస్నాబాద్ అసెంబ్లీ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కేంద్ర హోం సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ సూచనల మేరకు ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మహోత్సవంలో కబడ్డీ వాలీబాల్ హాకీ కోకో అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించబడనున్నాయి. ఎల్కతుర్తి మండలానికి చెందిన క్రీడాకారులు జట్లు ఆసక్తి ఉంటే ఈ నెల 27వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న జట్లకు ఈ నెల 28న డ్రా తీసి మార్చి 1 నుండి 3 వరకు హుస్నాబాద్ అసెంబ్లీ కేంద్రంలోని ప్రభుత్వ క్రీడా మైదానంలో పోటీలు నిర్వహించనున్నారు. అసెంబ్లీ స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచిన జట్లను పార్లమెంట్ స్థాయి పోటీలకు ఎంపిక చేసి, మార్చి 5 నుండి 7 వరకు పోటీలు నిర్వహించనున్నారు. ఆపై మార్చి 8న విజేత జట్లకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు మరియు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదని వయస్సు పరిమితి కూడా లేదని నిర్వాహకులు స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ కోసం సంప్రదించవలసిన నంబర్లు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ 9704646902 చదిరం రాకేష్ 9866126897 ఎం. తిరుపతి 9381130846 ఈ వివరాలను ఎల్కతుర్తి బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ వెల్లడించారు.

# కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 48వ డివిజన్ నూతన

## కార్పొరేటర్ ధర్మ సోత్ నరేష్ కు గణ సన్మానం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 25( మనవార్త ప్రతినిధి)** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 48వ డివిజన్ నూతన కార్పొరేటర్‌కు ఘన సన్మానం. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 48వ డివిజన్‌కు నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ ని




స్థానిక ప్రజలు, నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం డివిజన్‌లోని ప్రజాప్రతినిధులు, యువ నాయకులు మరియు కాలనీ వాసుల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, నూతన కార్పొరేటర్ ప్రజల విశ్వాసానికి న్యాయం చేస్తూ డివిజన్ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రాంతంలోని మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం మరియు రహదారి నిర్మాణ పనులను ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు. నూతన కార్పొరేటర్ మాట్లాడుతూ, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ప్రతి సమస్యను గుర్తించి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. డివిజన్ సమగ్ర అభివృద్ధే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గాజుల సుధాకర్ ఉడుత కృష్ణ కుమార్ కంచర్ల బ్రదర్స్ సిద్దెల బ్రదర్స్ నర్సి రఘు మిత్రులు మహిళా సంఘాల ప్రతినిధులు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సన్మానిత కార్పొరేటర్‌కు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# 108 బంగారు పుష్పాలతో శ్రీవారికి అష్టదళ పాదపద్మార్చన సేవ...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25** తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో బుధవారం రోజు ఉదయం 108 బంగారు పుష్పాలతో అష్టాదశ పద్మార్చన సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవాన్ని ఆలయ ప్రదాన ఆర్చకులు దిట్టకవి శ్రవణా చార్యులు దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. సుప్రభాత సేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు , ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని భక్తులకు కల్పించారు. ఉదయం 5:45 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థంను బంగారు బావి నుండి శ్రద్ధాభక్తులతో తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మణిమయ శోభిత స్వర్ణాభరణాలతో, పరిమళభరిత పుష్పమాలల తో శోభాయ మానంగా అలంకరించి , వేయి నామాలతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. లోక కళ్యాణం కోసం అర్చకులు శ్రీ సుదర్శన నారసింహ హవనాన్ని ఘనంగా నిర్వహించారు. బుధ వారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదార విందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో , శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవను నిర్వహించారు. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశు లయ్యారు. స్వామి వారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 2000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 గంటలకు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు శ్రీ స్వామివారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన ఏసిపి నర్సింలు




**గజ్వేల్ ఫిబ్రవరి 25 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని ఎడ్యుకేషన్ హబ్ మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు నిర్వహిస్తున్నారు గజ్వేల్ ఏసిపి నర్సింలు, గజ్వేల్ సిఐ రవికుమార్ ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలని సందర్శించారు పరీక్షలు ప్రశాంతంగా జరగాలని విద్యార్థులకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా చూసుకుంటామని పిల్లలు బాగా పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావాలని ఆశించారు అదేవిధంగా ఎలాంటి ఆటంకాలు లేకుండా పిల్లలు ఎలాంటి టెన్షన్ లేకుండా పరీక్షలు రాయాలని కేంద్రాల వద్ద బందోబస్తు పటిష్టంగా చేశామని వారు పేర్కొన్నారు

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 10వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ పర్యటన

**-మున్సిపల్ చైర్ పర్సన్ చందన రవీందర్ ను సన్మానించిన కౌన్సిలర్ కోట బాబు...**

**గజ్వేల్ ఫిబ్రవరి 25 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ చందన రవీందర్ బుధవారం పర్యటించారు. వార్డులోని పలు వీధులను సందర్శించి స్థానిక పరిస్థితులను, పారిశుధ్య పనులను వారు స్వయంగా పరిశీలించారు. వార్డు పర్యటనలో భాగంగా 10వ వార్డు కౌన్సిలర్ కోట బాబు వార్డులో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ కాలువలు, సి.సి. రోడ్లు, వీధి దీపాల సమస్యలను చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని విన్నవించారు. విన్నపాలపై



సానుకూలంగా స్పందించిన చైర్‌పర్సన్ చందన రవీందర్ మాట్లాడుతూ.. వార్డుల అభివృద్ధికి తమ పాలకవర్గం కట్టుబడి ఉందని, ప్రాధాన్యత క్రమంలో అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. చైర్‌పర్సన్ పదవి చేపట్టిన తర్వాత మొదటిసారి తమ వార్డుకు విచ్చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని, కౌన్సిలర్ కోట బాబు, వార్డు ప్రజలు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన సిఐ రవికుమార్



**గజ్వేల్ ఫిబ్రవరి 25 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం అయిన సందర్భంగా గజ్వేల్ లోని స్థానిక విశ్వతేజ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన గజ్వేల్ సిఐ రవికుమార్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అన్ని పరీక్ష కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తూ ఉన్నారని అన్నారు

## త్రిశక్తి ఆలయంలో వైభవంగా ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన గజ్వేల్ సిఐ రవికుమార్...**

**- శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని సూచన...**

**గజ్వేల్, ఫిబ్రవరి 25 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని త్రిశక్తి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం రోజు ఉత్సవాల్లో గజ్వేల్ సిఐ రవికుమార్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు పలికారు. ఈ సందర్భంగా సిఐ రవికుమార్ మాట్లాడుతూ త్రిశక్తి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు. బోనాల సమర్పణ, పలారం బండి ఊరేగింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు



కలగకుండా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 4వ వార్డు కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, త్రిశక్తి ఆలయ కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు

## హోలీ పండగను విజయవంతం చేయండి..

**జమ్మికుంట, ఫిబ్రవరి 24( మన వార్త ప్రతినిధి):**హోలీ పండుగను విజయవంతం చేయాలని బ్రదర్స్ టీం పిలుపునిచ్చారు. మార్చి 03న జరగబోయే హోలీ పర్వదినాన్ని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో బ్రదర్స్ టీమ్ ఆధ్వర్యంలో మెగా రంగుల హోలీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకలను రంగుల హరివిల్లుగా, సాంస్కృతిక ఉత్సాహంతో నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారికి బ్రదర్స్ టీమ్ తరపున ఉచితంగా రంగులు, సంగీతం మరియు స్ప్రింక్లింగ్ వాటర్ సిస్టమ్ ఏర్పాటు చేయబడిందని టీం తెలిపారు. విద్యార్థులు మరియు యువత ఉత్సాహంగా, సురక్షితంగా హోలీ పండుగను ఆనందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. బుధవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ( దిలీప్), పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ హోలీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువత ఐక్యతతో, ఆనందంగా



పండుగ జరుపుకోవాలని సూచించారు. వేడుకల సందర్భంగా మద్యం, కోడి గుడ్లు, ధూమపానం వంటి ఇతరులకు హాని కలిగించే పదార్థాలు పూర్తిగా నిషేధించబడినట్లు నిర్వాహకులు స్పష్టం చేశారు. అందరూ నియమాలను పాటిస్తూ సంతోషంగా రంగుల పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ మెగా రంగుల హోలీ ఉత్సవాన్ని బ్రదర్స్ టీం ఆర్గనైజర్స్ పాతకల ప్రవీణ్, సింగిరెడ్డి రంజిత్ రెడ్డి, గట్టు సాయిరామ్,సామల వెంకట్ రెడ్డి, కొత్త గణపతి రెడ్డి, పనికరి మహేష్ , మహేష్ ప్రణయ్, శివనాగరాజు, సందీప్, అఖిరానందన్ తదితరులు పాల్గొన్నారు.

## కొడిమ్యాల లో ఘనంగా ఎల్లమ్మ సిద్ధోగం



**-హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే సత్యం....**

**కొడిమ్యాల:ఫిబ్రవరి 25 మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల మండలం లో శ్రీ రేణుక ఎల్లమ్మ సిద్ధోగం నేటితో ముగిసింది వారం రోజులనుండి బోనాలు తీసి అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు గౌడ కులస్తులు చివరిరోజు కొడిమ్యాల ప్రజలు జాతరలా పండగ నిర్వహించుకున్నారు మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు పలువురు కార్యకర్తల కుటుంబాల ఇళ్లకు వెళ్లి భోజనం చేసి ఆత్మీయంగా పాలకరించారు

## అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసనం చేసిన సర్పంచ్



**ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 25 : (మన వార్తా ప్రతినిధి)** ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం 1 లో స్థానిక సర్పంచ్ బాలరాజు నరసగౌడ్ అంగన్వాడి టీచర్ సులోచన తో కలిసి అంగన్వాడిలో ముగ్గురు విద్యార్థులకు బుధవారం అన్నప్రసానం చేశారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొడ్డు రాజు సెక్రెటరీ కృష్ణ యాదవ్ నాయకులు కొండే వెంకటరెడ్డి అంగన్వాడి ఆయా అంగన్వాడి విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు

## వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలి



**-టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాబురావు...**

**-టిడబ్ల్యూజేఎఫ్ డైరీ ఆవిష్కరణ....**

**జమ్మికుంట, ఫిబ్రవరి 25( మన వార్త ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఎలాంటి షరతులు లేకుండా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడతాడి బాబురావు అన్నారు. బుధవారం రోజున డైరీ ఆవిష్కరణ అనంతరం బాబురావు మాట్లాడుతూ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న జర్నలిస్టు సంఘం ఏదైనా ఉందంటే ఫెడరేషన్ మాత్రమే అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులు ఎలాంటి షరతులు పెట్టకుండా వర్కింగ్ జర్నలిస్ట్ అందరికీ అక్రిడేషన్ కార్డ్స్ మంజూరు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు సౌడమల్ల యోహాన్, రాష్ట్ర నాయకులు భూపతి సంతోష్, జిల్లా నాయకులు ఎండి ఖాజా ఖాన్, కందుకూరి రాజు, నాగపురి రాజు, దొడ్డే రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## చైర్మెన్ ప్రశాంత్ కుమార్ కు సన్మానం..



**జమ్మికుంట, ఫిబ్రవరి 25( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో పెయింటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు జక్కే రవీందర్, జమీర్, శ్యామ్, శ్రీనివాస్, మొగిలి, అస్మాన్, బిపిన్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక ప్రకారం రోడ్డు భద్రతా చర్యలు అమలు చేయాలి



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 25 (మన వార్త,)**ప్రణాళిక ప్రకారం రోడ్డు భద్రతా చర్యలు అమలు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్, పీ ఆర్, పోలీస్, ట్రాన్స్ పోర్ట్, వైద్య, ఎక్సైజ్, విద్య, ఆర్టీసీ తదితర శాఖల అధికారులతో రోడ్డు సేఫ్టీ కమిటీ సమీక్ష సమావేశం అదనపు కలెక్టర్ నిర్వహించారు. ముందుగా గతనెలలో నిర్వహించిన రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం సందర్భంగా చర్చించిన అంశాలపై సమీక్ష చేశారు. రవాణా, ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్, పోలీస్ శాఖ సంయుక్తంగా చేసిన సర్వే వివరాలపై ఆరా తీశారు. వివిధ ప్రధాన రహదారుల్లో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద రంబుల్ స్ట్రిప్స్, సోలార్ సిగ్నల్స్, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని, రోడ్డు పైకి అడ్డుగా వచ్చిన చెట్ల కొమ్మలను తొలగించాలని సూచించారు. పలు జంక్షన్లు, రహదారుల్లో స్పీడ్ గన్స్, సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని, ఇప్పటికే ఉన్న వాటిని మరోసారి పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంక్ లలో కచ్చితంగా నో హెల్మెట్ .. నో పెట్రోల్ అమలు చేయాలని సూచించారు. పరిమితికి మించి విద్యార్థులను, ప్రయాణీకులను తరలిస్తున్న ఆటోలు, బస్సులను తనిఖీ చేయాలని, ఓవర్ లోడ్ తో వెళ్ళే సరుకు వాహనాలపై దృష్టి సారించాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆర్టీఏ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, ఈఈ ఆర్ అండ్ బీ నరసింహాచారి, ఈఈ నేషనల్ హై వేస్ సురేష్ రాథోడ్, డీటీఓ లక్ష్మణ్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, నేషనల్ హైవే డీఈ అన్నయ్య, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి -25 (మన వార్త )**జిల్లాలో డ్రగ్స్ , మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్‌హా సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి ఆరోగ్య చికిత్స, కౌన్సిలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. డ్రగ్స్, గంజాయితో కలిగే ఇబ్బందులపై యువత, విద్యార్థులకు ఎక్సైజ్, వైద్య ఆరోగ్య శాఖ సంయుక్తంగా అవగాహన కల్పించాలని సూచించారు. అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 25 (మన వార్త )**జిల్లాలో నిర్వహించే పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు.పదో తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సంబంధిత జిల్లా అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ బుధవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షలు వచ్చే నెల (మార్చి) 14 వ తేదీ నుంచి ఏప్రిల్ 15వ తేదీ వరకు నిర్వహించ నున్నారని తెలిపారు. 7,317 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాసేందుకు 34 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు.పరీక్షా కేంద్రాల వద్ద పరీక్ష జవాబు పత్రాలను ప్రశ్నపత్రాలను తరలించే సమయంలో పటిష్ఠ బందోబస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు.పరీక్ష జరుగుతున్నంత సేపు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు.విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష సమయం అనుకూలంగా తగినంత బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షలు కొనసాగే సమయంలో సమీప జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు.ఆయా పరిధిలో ఉన్న మున్సిపల్ కమిషనర్లు, ఎంపీ డీఓలు పరీక్ష కేంద్రాలను ముందస్తుగా పరిశీలించి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అలాగే ప్రతి పరీక్ష కేంద్రంలో వసతులను ఏర్పాటు చేయాలని, ఏఎన్ఎం ను అందుబాటులో ఉంచి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆయా ప్రదేశాల్లో వెళ్లే ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించాలని తెలిపారు.సమావేశంలో ఏఎస్పీ చంద్రయ్య, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, డీటీఓ నవీన్ కుమార్, ఆర్టీసీ, పోస్టల్, వైద్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ భీమేశ్వరుని సన్నిధిలో ప్రముఖ యాంకర్ సుమ



**వేములవాడ ఫిబ్రవరి 25 (మన వార్త )**ప్రముఖ యాంకర్ సుమ కనకాల బుధవారం వేములవాడ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీ భీమేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్షేత్ర సంప్రదాయం ప్రకారం సుమ కోడె మొక్కును సమర్పించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆమెకు తీర్థ ప్రసాదాలు అందజేసి, వేద మంత్రాలతో ఆశీర్వచనం గావించారు. ఆలయ అధికారులు స్వామి వారి శేష వస్త్రాన్ని కప్పి గౌరవించారు.సుమ రాకతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది, అభిమానులు ఆమెను చూసేందుకు ఆసక్తి కనబరిచారు.

## ప్రభుత్వ వెనుకబడిన తరగతి బాలుర కళాశాల వసతి గృహం లో విద్యార్థులకు ప్రేరణ



**వేములవాడ ఫిబ్రవరి 25 (మన వార్త )**వేములవాడ యందు జిల్లా వెనుకబడిన తరగతులు అభివృద్ధి శాఖ అధికారి సౌజన్య అధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్నా బీసీ హాస్టల్ విద్యార్థిలి, విద్యార్థులకు పరీక్షకు సంబంధించి సబ్జెక్టు వారి నిపుణలతో పరీక్ష విధానం మరియు పరిక్షలో. ఏలాంటి బత్తిడి లేకుండా రిధిక్ మార్కులు సాధించటానికి పలు సూచనలు మరియు మనో విజ్ఞాన అధ్యాపకులచే ప్రేరణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయం సూపర్డెంట్ రేవంత్ ఆధ్యాపకులు మరియు హస్టల్ వెల్ఫెరే అఫీసర్స్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అద్యాపకులు సూచనలు పాటిస్తు ఏలాంటి బత్తిడి లేకుండా పరీక్షలకు హజిత్రి జిల్లాలో ఆ బీసీ హాస్టల్ విద్యారులు, విద్యార్థినులు అత్యదిక్ మార్కులు సాధించాలని జిల్లా అధికారిగే సౌజన్య  పేర్కొన్నారు. ఈ సంధర్భంగా విద్యార్థులకు పరీక్ష సామాగ్నిని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కొడం లక్ష్మి నారాయణ జ్యోతి రాజశేఖర్ నరేశ్ కళ్యాణి మరియు విద్యార్థులు తదితరులు ఉన్నారు

## పేద ప్రజల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

**వేములవాడ ఫిబ్రవరి 25 (మన వార్త)**పేద ప్రజల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..బుధవారం వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో



ఓపెన్ జిమ్,26 లక్షలతోహాహాసీసీ రోడ్ల నిర్మాణం,20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ బిల్డింగ్,10 లక్షలతో మహిళా సమైక్య భవన నిర్మాణం, నమిలిగుండు పల్లి ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్,12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వ విప్ శంకుస్థాపన చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తున్నాయని తెలిపారు.వట్టేముల గ్రామానికి ఇప్పటి వరకు వివిధ అబివృద్ధి పనులకు సుమారు 2 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి తెలిపారు..వట్టేముల చేక్కపల్లి రోడ్డు ను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు..రోడ్డు కు ఇరు వైపుల సైడ్ డ్రైనేజీల నిర్మాణం చేపడతామని,వట్టేముల జంక్షన్ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు..మహిళలు సాధికారత సాధించే వరకు ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉంటుందన్నారు. మహిళలు వారి కాళ్ల మీద వారు నిలబడేలా.. ఆర్థికంగా నిలబెడుతూ వ్యాపార రంగంలో నిలదొక్కుకునేలా చర్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని అందులో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని సంకల్పించారని తెలిపారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి మహిళా తల్లులను లక్ష అధికారులు చేయాలని పావలా వడ్డీ రుణాలు అందించి మహిళా సంఘాలకు బలమైన ఊతమిచ్చారని గుర్తు చేశారు. మహిళలను లక్ష్యాధికారులుగా తీర్చిదిద్దాలని ఆయన సంకల్పించారని తెలిపారు. అయితే గత ప్రభుత్వం మహిళా సంఘాలను పట్టించుకోకుండా, సభ్యులను కేవలం సమావేశాలకు మాత్రమే పరిమితం చేసిందని విమర్శించారు.ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో మహిళా సంఘాలపై ప్రత్యేక దృష్టి సారించామని, ఇప్పటి వరకు మూడు సార్లు మహిళా సంఘాలు చెల్లించిన వడ్డీ మొత్తాన్ని వారి ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. మహిళల సాధికారత కోసం మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, గృహలక్ష్మి పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించే పథకం వంటి కార్యక్రమాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు..

## వేములవాడలో నెలాఖరు వరకు నిషేధాజ్ఞలు టౌన్ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్




**వేములవాడ ఫిబ్రవరి 25 (మన వార్త )**వేములవాడ పట్టణంలో ప్రజా శాంతి, భద్రతలను పరిరక్షించేందుకు పోలీసులు కఠిన నిర్ణయం తీసుకున్నారు. పోలీస్ చట్టం–1861, రూల్ 30 ప్రకారం పట్టణ పరిధిలో నిషేధాజ్ఞలను విధిస్తున్నట్లు వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రకటించారు. ఈ ఉత్తర్వులు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ రాత్రి వరకు అమల్లో ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ౹పట్టణ పరిధిలో ఎటువంటి ప్రజా సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు మరియు ఆందోళన కార్యక్రమాలను ముందస్తు అనుమతి లేకుండా నిర్వహించకూడదు. బహిరంగ ప్రదేశాల్లో కత్తులు, ఈటెలు, కర్రలు, పేలుడు పదార్థాలు లేదా ఇతర ప్రమాదకర ఆయుధాలను తీసుకెళ్లడంపై నిషేధం విధించారు. అలాగే, ప్రజలకు అసౌకర్యం కలిగించేలా రహదారులపై గుంపులుగా చేరడం, రాళ్లు లేదా విసిరే వస్తువులను సేకరించడం, అనుమతి లేకుండా లౌడ్ స్పీకర్లు, డీజేలను వాడటాన్ని పూర్తిగా నిషేధించారు. ౹ఈ ఆంక్షల నుంచి విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సైనిక సిబ్బంది, హోం గార్డులకు మినహాయింపు ఉంటుంది. అలాగే, అత్యవసరమైన అంత్యక్రియల ఊరేగింపులకు ఈ ఆదేశాలు వర్తించవు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలంతా శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీస్ శాఖకు సహకరించాలని అధికారులు కోరారు.

## మార్చి 3న జరిగే రంగ్ హోలీ ఫెస్టివల్ నీ విజయవంతం చేయండి...



**–బ్రదర్స్ టీం జమ్మికుంట...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 25(మనవార్త )** జమ్మికుంట పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో బ్రదర్స్ టీమ్ ఆధ్వర్యంలో మెగా రంగ్ హోలీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకలను రంగుల హరివిల్లుగా, సాంస్కృతిక ఉత్సాహంతో నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారికి బ్రదర్స్ టీమ్ తరఫున ఉచితంగా రంగులు, సంగీతం మరియు స్ప్రింక్లింగ్ వాటర్ సిస్టమ్ ఏర్పాటు చేయబడింది. విద్యార్థులు మరియు యువత ఉత్సాహంగా, సురక్షితంగా హోలీ పండుగను ఆనందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ( దిలీప్) పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్,మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్ హాజరై హోలీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువత ఐక్యతతో, ఆనందంగా పండుగ జరుపుకోవాలని సూచించారు.వేడుకల సందర్భంగా మద్యం, గుడ్లు, ధూమపానం వంటి ఇతరులకు హాని కలిగించే పదార్థాలు పూర్తిగా నిషేధించబడినట్లు నిర్వాహకులు స్పష్టం చేశారు. అందరూ నియమాలను పాటిస్తూ సంతోషంగా రంగుల పండుగను జరుపుకోవాలని కోరారు ఈ మెగా రంగ్ హోలీ ఉత్సవాన్ని బ్రదర్స్ టీం ఆర్గనైజర్స్ పాతకల ప్రవీణ్, సింగిరెడ్డి రంజిత్ రెడ్డి, గట్టు సాయిరామ్,సామల  వెంకట్ రెడ్డి, కొత్త గణపతి రెడ్డి, పనికరి మహేష్ , మహేష్ ప్రణయ్, శివనాగరాజు, సందీప్, అఖిరానందన్  తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానంతో అందులకు చూపు...



**–నేత్రదాత చిదురాల శ్రీనివాస్ సంస్మరణ సభ...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 25(మనవార్త )**జమ్మికుంట లో ఇటీవల చిదురాల శ్రీనివాస్ గుండెపోటుతో మరణించగా సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులు నేత్రదానం చేసి ఇద్దరి అందులకు చూపును ప్రసాదించారు.ఈ సందర్భంగా నేత్రదాత నివాసములో చిదురాల శ్రీనివాస్ సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు యం.నరహరి ఆధ్వర్యంలో నిర్వహించినారు. అధ్యక్షులు మచ్చగిరి నరహరి మరియు గర్రెపల్లి వెంకటేశ్వర్లు డీలర్ నేత్ర అవయవ శరీర దానాలపై సభకు వచ్చిన బంధుమిత్రులకు అందరికీ అవగాహన కల్పించి, జ్ఞాపికను భార్య భాగ్యలక్ష్మి కుమారుడు కార్తీక్,కూతురు ఆకినపల్లి అనూష భర్త విజయకుమార్ లకు అందజేసి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు గర్రెపల్లి వెంకటేశ్వర్లు,ముస్త్యాల జగదీశ్వర్, చిటికేసి శివానందయ్య, చిదురాల శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్  తదితరులు  పాల్గొనినారు.

## జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్..



**జమ్మికుంట, ఫిబ్రవరి 25( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట  మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ని ప్రముఖ సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్యతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, సాహితీవేత్తలు, అభిమానులు, యువ నాయకులు పాల్గొని చైర్మన్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.జమ్మికుంట పట్టణంలో జరిగిన ఈ సత్కార కార్యక్రమం ఆత్మీయతతో, ఆనందోత్సాహాలతో సాగింది. చైర్మన్ ని కలిసిన మిట్టపల్లి సురేందర్ మాట్లాడుతూ, ప్రజల విశ్వాసం మీద గెలిచి బాధ్యతలు స్వీకరించిన మొలుగు ప్రశాంత్ కుమార్ ప్రజల ఆశయాలను నెరవేర్చే నాయకుడిగా నిలవాలని ఆకాంక్షించారు. సాహిత్యం, సాంస్కృతిక రంగాలకు ప్రోత్సాహం అందించడంతో పాటు పట్టణ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు.

## చేతి వాచ్ సమయానికి సూచిక, వ్యక్తిత్వానికి ప్రతీక



**డెస్క్,** సమయాన్ని గుర్తు చేసే సహచరి చేతి వాచ్ మన రోజువారీ జీవితంలో సమయాన్ని గుర్తు చేసే ముఖ్య సాధనంగా నిలిచిందని నిపుణులు చెబుతున్నారు. మొబైల్ ఫోన్లు వచ్చిన తర్వాత కూడా చేతి గడియారం ప్రాముఖ్యత తగ్గలేదని పేర్కొంటున్నారు. చేతిపై వాచ్ ఉండటం సమయపాలనకు అలవాటు కలిగిస్తుందని పెద్దలు చెబుతున్నారు. పాతకాలం నుంచి ఆధునికత వరకు ప్రయాణం మొదట మెకానికల్ గడియారాలుగా ప్రారంభమైన చేతి వాచ్‌లు కాలక్రమేణా డిజిటల్, స్మార్ట్ వాచ్‌లుగా అభివృద్ధి చెందాయని పేర్కొంటున్నారు. ఆరోగ్య సమాచారం, కాల్స్, సందేశాలు చూపే స్మార్ట్ వాచ్‌లు యువతలో ప్రాచుర్యం పొందుతున్నాయని చెబుతున్నారు. అయినప్పటికీ అనలాగ్ వాచ్‌లకు ప్రత్యేకమైన ఆకర్షణ ఇంకా కొనసాగుతోందని నిపుణులు అంటున్నారు. వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే అలంకారం చేతి వాచ్ కేవలం సమయ సూచిక మాత్రమే కాకుండా ఒక అలంకార వస్తువుగా కూడా గుర్తింపు పొందింది. అధికారిక సమావేశాలు, వేడుకలు, రోజువారీ ఉపయోగం సందర్భాలకు తగిన డిజైన్లు అందుబాటులో ఉన్నాయని వ్యాపారులు చెబుతున్నారు. వ్యక్తి అభిరుచి, స్థాయిని ప్రతిబింబించే సాధనంగా వాచ్ నిలుస్తుందని పేర్కొంటున్నారు. సమయపాలనకు గుర్తు చేతి వాచ్ మనకు సమయ విలువను గుర్తు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. సమయానికి పనులు పూర్తి చేయడం, క్రమశిక్షణ పాటించడం వంటి అలవాట్లకు ఇది సహాయపడుతుందని పేర్కొంటున్నారు. కాలం మారినా చేతి వాచ్ సమయానికి సూచికగా, వ్యక్తిత్వానికి ప్రతీకగా తన స్థానాన్ని నిలబెట్టుకుంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# బంగారం పెరుగుదల, వెండి భారీ పతనం





**హైదరాబాద్** బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి ధరలు మరోసారి భారంగా మారాయి. గత కొన్ని రోజులుగా పెరుగుతూ వచ్చిన పసిడి విలువ తాజాగా మరింత ఎగబాకింది. దేశీయ స్థాయిలో కొనుగోలు అవసరం పెరగడం, అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చిత పరిస్థితులు నెలకొనడం, పెట్టుబడిదారుల ఆసక్తి అధికమవడం వంటి కారణాలతో బంగారం ధరలు పైకి దూసుకెళ్తున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. అయితే ఇదే సమయంలో వెండి ధర ఒక్కరోజులోనే గణనీయంగా పడిపోవడం గమనార్హం.నగరంలో ఫిబ్రవరి 25న ఇరవై రెండు క్యారెట్ల బంగారం తులం ధర నాలుగు వందల రూపాయలు పెరిగి ఒక లక్ష నలభై ఎనిమిది వేల మూడు వందల రూపాయలకు చేరుకుంది. గత వారం రోజుల వ్యవధిలోనే దాదాపు ఎనిమిది వేల రూపాయల వరకు పెరుగుదల నమోదైంది. వరుస పెరుగుదలతో సాధారణ కొనుగోలుదారులు వెనుకంజ వేస్తుండగా, దీర్ఘకాలిక పెట్టుబడిగా భావించే వారు మాత్రం ఆసక్తి కనబరుస్తున్నారు.ఇరవై నాలుగు క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర కూడా నాలుగు వందల ముప్పై రూపాయలు పెరిగి ఒక లక్ష అరవై ఒక వేల ఏడు వందల ఎనభై రూపాయల వద్ద కొనసాగుతోంది. పెరుగుతున్న ఆర్థిక అస్థిరత నేపథ్యంలో పసిడి సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించబడుతోంది. అందువల్ల భవిష్యత్తులో కూడా ధరల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు చెబుతున్నారు.మరోవైపు వెండి ధర ఒక్కరోజులోనే దాదాపు పది వేల రూపాయలు తగ్గి కిలోకు సుమారు రెండు లక్షల తొంభై వేల రూపాయల వద్ద కొనసాగుతోంది. ఇది వెండి కొనుగోలు చేయాలనుకునే వారికి కొంత ఉపశమనంగా మారింది. అంతర్జాతీయ స్థాయిలో పసిడి విలువ స్వల్పంగా తగ్గుదల చూపుతుండగా, వెండి విలువ కూడా మార్పులతో కొనసాగుతోంది. ఇదే సమయంలో అమెరికా కరెన్సీతో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ తొంభై రూపాయల తొంభై ఐదు పైసల వద్ద ఉంది.ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక పరిస్థితుల్లో నెలకొన్న అనిశ్చితి, పెట్టుబడిదారుల ధోరణి, దేశీయ అవసరాల పెరుగుదల వంటి అంశాలు బంగారం ధరలపై ప్రభావం చూపుతున్నాయి. రాబోయే రోజుల్లో ఈ ధోరణి ఎలా ఉండబోతుందో వ్యాపార వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.

# క్రెడిట్ కార్డుల ఆఫర్లకు కోతలు




**ముంబై** ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో క్రెడిట్ కార్డుల వినియోగం గణనీయంగా పెరుగుతున్న వేళ, ప్రముఖ బ్యాంకులు తమ కార్డులపై అందించే ఆఫర్లు, క్యాష్‌బ్యాక్‌లు, రివార్డు పాయింట్లలో కోతలు విధించడం వినియోగదారులకు షాక్‌గా మారింది. వివిధ ప్రయోజనాల కోసమే క్రెడిట్ కార్డులను ఉపయోగిస్తున్న కస్టమర్లు ఈ మార్పులతో నిరాశ వ్యక్తం చేస్తున్నారు.ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకు భారతీయ స్టేట్ బ్యాంకు గతంలో కొన్ని ప్రాచుర్యం పొందిన కార్డులపై సంవత్సరానికి ఎనిమిది సార్లు ఉచిత దేశీయ విమానాశ్రయ విశ్రాంతి గదుల సౌకర్యం కల్పించగా, ఇప్పుడు దానిని నాలుగు సార్లకు పరిమితం చేసింది. అలాగే కొన్ని కొనుగోళ్లపై లభించే అదనపు రివార్డు పాయింట్లను కూడా తగ్గించింది.ప్రైవేట్ రంగ బ్యాంకులలో ఐసీఐసీఐ బ్యాంకు తన ప్లాటినం కార్డులపై అందించిన సినిమా టికెట్ ప్రయోజనాలను పూర్తిగా నిలిపివేసింది. అంతేకాకుండా రివార్డు పాయింట్ల గరిష్ట పరిమితిని తగ్గించింది. నెలకు ఇరవై వేల రూపాయలకు మించి లావాదేవీలు చేసినప్పటికీ అదనపు పాయింట్లు రాకుండా నిబంధనలు మార్చినట్లు సమాచారం.యాక్సిస్ బ్యాంకు కొత్త విధానాన్ని అమలు చేస్తూ కార్డు మూసివేసిన తర్వాత ముప్పై రోజుల్లోపే రివార్డు పాయింట్లు గడువు ముగిసేలా నిర్ణయం తీసుకుంది. దీంతో పాయింట్ల వినియోగంలో కస్టమర్లు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇక హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు తన ప్రీమియం ఇన్ఫినియా కార్డులపై ఇచ్చే ప్రత్యేక వోచర్ పాయింట్లను గణనీయంగా తగ్గించింది. గతంలో ప్రతి నూట యాభై రూపాయల ఖర్చుకు ఇరవై ఐదు రెట్లు పాయింట్లు ఇచ్చిన చోట, ఇప్పుడు దానిని పన్నెండు రెట్లకు పరిమితం చేసింది. అలాగే ఉచిత విమానాశ్రయ విశ్రాంతి గది సౌకర్యం పొందాలంటే నెలవారీ ఖర్చు పరిమితిని పెంచినట్లు ఇతర బ్యాంకులు కూడా ప్రకటించాయి.మొత్తంగా చూస్తే బ్యాంకులు వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగా ఈ మార్పులు చేపట్టినట్లు తెలుస్తోంది. వినియోగదారులు తమ కార్డు నిబంధనలను పునఃసమీక్షించుకుని ఖర్చులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించుకోవాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

# జెన్ జీ జీవనశైలి ప్రభావం




**ముంబై** ప్రపంచవ్యాప్తంగా యువతలో చోటుచేసుకుంటున్న జీవనశైలి మార్పులు మద్యం రంగంపై స్పష్టమైన ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా జెన్ జీ తరం ఆరోగ్యకర జీవన విధానాన్ని అవలంబిస్తూ మద్యపానానికి దూరంగా ఉండటంతో ఆల్కహాల్ పరిశ్రమకు గట్టి ఎదురుదెబ్బ తగులుతోందని మార్కెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యం, సమతుల్య ఆహారం వంటి అంశాలపై దృష్టి పెరగడం వల్ల సంప్రదాయ మద్య వినియోగంలో గణనీయమైన తగ్గుదల కనిపిస్తోంది.పలు అంతర్జాతీయ నివేదికల ప్రకారం గత నాలుగేళ్లలో మద్యం పరిశ్రమ ప్రపంచ స్థాయిలో భారీ మార్కెట్ విలువను కోల్పోయింది. సుమారు ఎనిమిది వందల ముప్పై తొమ్మిది బిలియన్ అమెరికన్ డాలర్లకు సమానమైన నష్టాన్ని ఈ రంగం చవిచూసిందని అంచనాలు వెల్లడిస్తున్నాయి. యువత వినియోగ ధోరణిలో వచ్చిన మార్పులు, ఆరోగ్యంపై పెరిగిన అవగాహన, సమతుల్య జీవన విధానంపై ఆసక్తి పెరగడం వంటి కారణాలు దీనికి ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు.కొత్త తరం మద్యానికి బదులుగా తక్కువ మోతాదులో ఆల్కహాల్ కలిగిన పానీయాలు లేదా పూర్తిగా మద్యరహిత పానీయాల వైపు మొగ్గుచూపుతోంది. సామాజిక మాధ్యమాల ప్రభావం, వ్యాయామ సంస్కృతి విస్తరణ, ఆరోగ్య సమస్యలపై అవగాహన పెరగడం వంటి అంశాలు ఈ మార్పుకు దోహదం చేస్తున్నాయి. ఫలితంగా పాత పద్ధతుల్లో కొనసాగుతున్న మద్యం తయారీ సంస్థలు తమ వ్యూహాలను పునఃపరిశీలించాల్సిన పరిస్థితి ఏర్పడింది.విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా మార్పులు చేసుకోని సంస్థలకు భవిష్యత్తులో మరింత సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంది. మద్యరహిత పానీయాలు, ఆరోగ్యాన్ని ప్రోత్సహించే ప్రత్యామ్నాయ ఉత్పత్తులపై దృష్టి పెట్టడం ద్వారా మాత్రమే ఈ రంగం తిరిగి వృద్ధి దిశగా పయనించగలదని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. కొత్త తరం విలువలను అర్థం చేసుకుని వ్యాపార వ్యూహాలను మార్చుకునే సంస్థలకే రాబోయే కాలంలో అవకాశాలు మెరుగ్గా ఉండనున్నాయి.

# సమ్మర్ సీజన్‌లో ఏసీ ధరల పెరుగుదల




**ముంబై** ఎండాకాలం ప్రారంభమవుతుండటంతో దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. ఏప్రిల్ నుంచి వేడి మరింత తీవ్రరూపం దాల్చే అవకాశముండటంతో ఇళ్లలో, కార్యాలయాల్లో శీతలీకరణ పరికరాల వినియోగం గణనీయంగా పెరగనుంది. అయితే ఇదే సమయంలో వినియోగదారులకు మరో షాక్ ఎదురుకానుంది. గాలి శీతలీకరణ యంత్రాల ధరలు త్వరలోనే భారీగా పెరగనున్నాయని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి.తయారీ ఖర్చులు పెరగడం ప్రధాన కారణంగా పేర్కొంటున్నారు. రాగి, అల్యూమినియం వంటి లోహాల ధరలు అంతర్జాతీయ మార్కెట్లో పెరగడంతో తయారీ వ్యయం అధికమైంది. అదనంగా ఇతర ముడి పదార్థాల ఖర్చులు, రవాణా వ్యయాలు, సామర్థ్య ప్రమాణాల మార్పులు కూడా ధరల పెరుగుదలకు దోహదం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో గాలి శీతలీకరణ యంత్రాల ధరలు సుమారు ఐదు శాతం నుంచి పదిహేను శాతం వరకు పెరిగే అవకాశముందని అంచనా వేస్తున్నారు. పెంచిన ధరలు వేసవి సీజన్‌లోనే అమల్లోకి రానున్నట్లు సమాచారం.వేసవిలో డిమాండ్ సాధారణంగా గరిష్ట స్థాయికి చేరుకుంటుంది. ఏప్రిల్ నుంచి జూన్ వరకు గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య సముదాయాల్లో గాలి శీతలీకరణ పరికరాల వినియోగం అధికంగా ఉంటుంది. ఈ పెరిగిన డిమాండ్ కూడా ధరలపై ప్రభావం చూపనుంది. వినియోగదారులు ముందుగానే కొనుగోలు చేయాలా లేదా వేచి చూడాలా అన్న దానిపై ఆలోచనలో పడుతున్నారు.ఇదిలా ఉండగా, కంపెనీలు అధునాతన సాంకేతికతతో కొత్త మోడళ్లను మార్కెట్లోకి తీసుకువచ్చేందుకు సిద్ధమవుతున్నాయి. వోల్టాస్ సంస్థ తాజా విభాగంలో స్వయంచాలక ఉష్ణోగ్రత నియంత్రణ వ్యవస్థతో కూడిన కొత్త శ్రేణిని ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. గదిలోని వాస్తవ ఉష్ణోగ్రతను గుర్తించి తగిన విధంగా స్వయంచాలకంగా సర్దుబాటు చేసుకునే విధానం ఇందులో ఉండనుంది. దీని ద్వారా విద్యుత్ వినియోగం తగ్గుతుందని కంపెనీలు చెబుతున్నాయి.ఇతర తయారీ సంస్థలు కూడా కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతికతతో గాలి శీతలీకరణ యంత్రాలను ప్రవేశపెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయి. మొత్తంగా ఈ వేసవి కాలంలో శీతలీకరణ పరికరాల ధరలు పెరగనున్న నేపథ్యంలో వినియోగదారులు ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని నిపుణులు సూచిస్తున్నారు.

## పెద్ది' రెండో సాంగ్‌కి ముహూర్తం ఫిక్స్..





**హైదరాబాద్** గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ 'ఉప్పెన' ఫేం దర్శకుడు బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది'పై అంచనాలు రోజురోజుకీ అమాంతం పెరుగుతున్నాయి. ఇప్పటికే విడుదలైన 'చికిరి చికిరి' సాంగ్ యూట్యూబ్‌లో సెన్సేషన్‌గా మారి రికార్డులు సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ పాటకు వచ్చిన రెస్పాన్స్‌తో సినిమాపై హైప్ మరింత పెరిగింది. ఇప్పుడు 'పెద్ది' నుంచి రాబోయే రెండో పాట కోసం మెగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. లేటెస్ట్ బజ్ ప్రకారం ఈ సినిమా రెండో సాంగ్‌ను మార్చి 2న విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. ఈ పాట ద్వారా హీరో క్యారెక్టర్‌ను పూర్తిస్థాయిలో ఇంట్రడ్యూస్ చేయనున్నారని సమాచారం. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. దీంతో మెగా ఫ్యాన్స్‌లో ఉత్సాహం మరింత పెరిగింది. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి ఇప్పటికే మ్యూజిక్ పరంగా భారీ క్రేజ్ ఏర్పడింది. 'చికిరి చికిరి' పాట విడుదలైన మొదటి రోజే కోట్లాది వ్యూస్ సాధించగా, బ్యాట్ పట్టుకుని చరణ్ వేసిన హుక్ స్టెప్ సోషల్ మీడియాలో ట్రెండ్‌గా మారింది. లక్షల మంది ఫ్యాన్స్ రీల్స్ చేసి ఈ పాటను వైరల్ చేయడం విశేషం. ఈ హైప్ నేపథ్యంలో రెండో సాంగ్ ఎలా ఉండబోతుందన్న ఉత్కంఠ మరింత పెరిగింది. మొదట ఈ చిత్రాన్ని మార్చి 27న విడుదల చేయాలని భావించినప్పటికీ, షూటింగ్ పెండింగ్ పనులు మరియు పోస్ట్ ప్రొడక్షన్ కారణంగా విడుదల వాయిదా పడింది. తాజా సమాచారం ప్రకారం సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. కీలక పాత్రల్లో శివరాజ్ కుమార్, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ, జగపతి బాబు వంటి ప్రముఖులు కనిపించనున్నారు. ఉత్తరాంధ్ర గ్రామీణ క్రీడల నేపథ్యంతో రూపొందుతున్న ఈ యాక్షన్ డ్రామా ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌తోనే గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా విడుదల కానుంది. 'చికిరి చికిరి'తో ట్రెండ్ సెట్ చేసిన 'పెద్ది' టీండ రెండో సాంగ్‌తో మెగా ఫ్యాన్స్‌కు ఇంకా పెద్ద సర్ప్రైజ్ ఇవ్వబోతుందా అన్న ఆసక్తి ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది

## నాని 'ఆయాషేర్' దెబ్బకి పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్' ఔరా గల్లంతు!




**హైదరాబాద్** ప్రస్తుతం సోషల్ మీడియాలో నేచురల్ స్టార్ నాని 'ఆయాషేర్' మేనియా ప్రకంపనలు సృష్టిస్తోంది. నాని రాబోయే చిత్రం 'ది ప్యారడైజ్' నుంచి విడుదలైన ఈ స్పెషల్ సాంగ్ అటు టాలీవుడ్‌లోనే కాకుండా ఇటు డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్‌లోనూ సంచలనంగా మారింది. ఈ పాటలో నాని చూపించిన మాస్ ఎనర్జీ, స్టెప్పులు, స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. గతంలో నాని చేసిన పవర్‌ఫుల్ పాత్రల ప్రభావాన్ని కూడా ఈ పాట మించిపోయిందని నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. మరోవైపు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం నుంచి విడుదలైన 'ఔరా ఆఫ్ ఉస్తాద్' పాట మొదట ట్రెండింగ్‌లో నిలిచింది. అయితే నాని 'ఆయాషేర్' విడుదలైన తర్వాత సోషల్ మీడియా ట్రెండ్స్ పూర్తిగా మారిపోయాయి. విడుదలైన కొన్ని గంటల్లోనే 'ఆయాషేర్' పాట మ్యూజిక్ సెక్షన్‌లో టాప్ స్థానాన్ని కైవసం చేసుకోవడంతో 'ఉస్తాద్' పాట వెనక్కి వెళ్లింది. దీంతో "ఆయాషేర్ దెబ్బకి ఉస్తాద్ ఔరా గల్లంతయింది" అంటూ అభిమానులు సోషల్ మీడియాలో విస్తృతంగా కామెంట్లు చేస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ పాటకు కాసర్ల శ్యామ్ అందించిన సాహిత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఇప్పటికే ఈ పాటపై వేల సంఖ్యలో రీల్స్ రూపొందుతుండగా, సెలబ్రిటీల నుంచి సామాన్యుల వరకూ అందరూ నాని మాస్ స్టెప్పులను అనుకరిస్తూ వీడియోలు పోస్ట్ చేస్తున్నారు. మిలియన్ల కొద్దీ వ్యూస్‌తో 'ఆయాషేర్' పాట ప్రస్తుతం ట్రెండింగ్ చార్ట్‌లలో దూసుకుపోతూ నాని క్రేజ్‌ను మరో స్థాయికి తీసుకెళ్లింది.

## తండ్రి అనారోగ్యంతో శిబిరం విడిచిన రింకూ సింగ్




**చెన్నై** భారత జట్టు తరఫున పరిమిత ఓవర్ల క్రికెట్‌లో కీలక ఆటగాడిగా ఎదిగిన రింకూ సింగ్ కుటుంబ అత్యవసర పరిస్థితి కారణంగా శిక్షణ శిబిరాన్ని వీడి స్వగ్రామానికి వెళ్లినట్లు సమాచారం. అంతర్జాతీయ క్రికెట్ మండలి నిర్వహిస్తున్న ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026కు ముందు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాల మధ్యలోనే ఈ నిర్ణయం తీసుకోవడం అభిమానులను కలవరపెడుతోంది. ఆయన తండ్రి ఆరోగ్య పరిస్థితి తీవ్రంగా విషమించడంతో కుటుంబ సభ్యుల వద్ద ఉండేందుకు రింకూ సింగ్ జట్టును తాత్కాలికంగా వీడినట్లు భారత క్రికెట్ నియంత్రణ మండలి వర్గాలు వెల్లడించాయి. సమాచారం ప్రకారం రింకూ సింగ్ తండ్రి తీవ్ర దశలో ఉన్న కాలేయ వ్యాధితో బాధపడుతున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారని కుటుంబ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇలాంటి క్లిష్ట సమయంలో కుటుంబానికి అండగా నిలవడం తన బాధ్యతగా భావించిన రింకూ, జట్టు నిర్వహణతో చర్చించి స్వగ్రామానికి వెళ్లినట్లు సమాచారం. ఆయన మళ్లీ జట్టులో చేరుతారా లేదా పోటీలకు పూర్తిగా దూరమవుతారా అన్న విషయంపై ఇంకా స్పష్టత లేదు. జట్టు నిర్వహణ పరిస్థితిని సమీక్షిస్తూ అధికారిక ప్రకటన విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఇటీవలి కాలంలో భారత జాతీయ క్రికెట్ జట్టు తరఫున రింకూ సింగ్ కీలక ముగింపు ఆటగాడిగా గుర్తింపు పొందాడు. ఒత్తిడి పరిస్థితుల్లో చివరి ఓవర్లలో అద్భుత ప్రదర్శన చేస్తూ జట్టుకు విజయాలు అందించాడు. ఈ పోటీలో మాత్రం అతనికి ఎక్కువ అవకాశాలు రాలేదు. ఐదు ఇన్నింగ్స్‌ల్లో కేవలం ఇరవై నాలుగు పరుగులు మాత్రమే నమోదు చేశాడు. రెండుసార్లు అవుట్ కాకుండా నిలిచాడు. అత్యధికంగా పదకొండు పరుగులు చేశాడు. ఈ సంవత్సరం జరిగిన పది అంతర్జాతీయ ఇరవై ఓవర్ల మ్యాచ్‌ల్లో మొత్తం వంద పదిహేను పరుగులు సాధించి సగటు ఇరవై ఎనిమిది దశాంశం డెబ్బై ఐదు నమోదు చేశాడు. ప్రస్తుతం చెన్నైలో జింబాబ్వే జాతీయ క్రికెట్ జట్టుతో జరగనున్న కీలక పోరులో భారత్ తప్పనిసరిగా గెలవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికే సూపర్ ఎనిమిది దశలో తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జాతీయ క్రికెట్ జట్టు చేతిలో ఓటమి పాలవడంతో సమీకరణాలు కఠినమయ్యాయి. ఇలాంటి సమయంలో రింకూ సింగ్ గైర్హాజరు జట్టు మనోధైర్యంపై ప్రభావం చూపవచ్చని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే ప్రస్తుతం క్రికెట్ కంటే కుటుంబ పరిస్థితికే ప్రాధాన్యం ఇస్తున్న రింకూ సింగ్ నిర్ణయానికి క్రీడా ప్రపంచం మద్దతు తెలుపుతోంది. అభిమానులు ఆయన తండ్రి ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని ప్రార్థిస్తున్నారు. జట్టు విజయంతో పాటు కుటుంబ సంక్షేమం కూడా సమానంగా ముఖ్యమని ఈ ఘటన మరోసారి స్పష్టం చేసింది.

## అతిగా ఆలోచించొద్దన్న పాంటింగ్



**చెన్నై** దక్షిణాఫ్రికాతో జరిగిన సూపర్ ఎనిమిది పోరులో ఘోర పరాజయం అనంతరం భారత జట్టుకు ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ కీలక సూచనలు చేశారు. జట్టు ఎంపిక విషయంలో అతిగా వ్యూహాలు రచించడం మానేసి, అత్యుత్తమ పదకొండు మందిని మాత్రమే బరిలోకి దింపాలని ఆయన హితవు పలికారు. ప్రత్యర్థి జట్టులో ఎడమచేతి బ్యాటర్లు ఎక్కువగా ఉన్నారనే కారణంతో తుది జట్టులో మార్పులు చేయడం సరైన దారి కాదని అభిప్రాయపడ్డారు. ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా జరిగిన ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జాతీయ క్రికెట్ జట్టు భారీ స్కోరు నమోదు చేయగా, ఛేదనలో భారత జాతీయ క్రికెట్ జట్టు తక్కువ పరుగులకే కుప్పకూలింది. ఈ ఓటమితో జట్టు పరుగుల సగటుపై కూడా తీవ్ర ప్రభావం పడింది. సెమీఫైనల్ అవకాశాలు సజీవంగా ఉండాలంటే మిగిలిన మ్యాచ్‌లలో తప్పనిసరిగా గెలవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో పాంటింగ్ మాట్లాడుతూ, జట్టులో కీలక ఆల్‌రౌండర్ అయిన అక్షర్ పటేల్ను పక్కనపెట్టడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. ఎడమచేతి బ్యాటర్లను ఎదుర్కొనే వ్యూహం పేరిట అతడిని బయట ఉంచడం కంటే, సరైన సమయంలో అతని సేవలను వినియోగించుకోవడం కెప్టెన్ నైపుణ్యమని పేర్కొన్నారు. కేవలం మ్యాచ్ పరిస్థితులను మాత్రమే పరిగణనలోకి తీసుకుని కీలక ఆటగాళ్లను దూరం పెట్టడం జట్టుకు నష్టమని ఆయన స్పష్టం చేశారు. అదే విధంగా రిస్ట్ స్పిన్నర్ అయిన కుల్దీప్ యాదవ్ను తిరిగి జట్టులోకి తీసుకురావాలని సూచించారు. ఎడమచేతి, కుడిచేతి బ్యాటర్ల మధ్య తేడా లేకుండా ఇద్దరినీ ఇబ్బంది పెట్టగల సామర్థ్యం కుల్దీప్‌కు ఉందని చెప్పారు. చెన్నైలో జరగబోయే కీలక మ్యాచ్‌లో పరిస్థితులకు తగ్గ అత్యుత్తమ సమతుల్య జట్టును ఎంపిక చేయాలని హితవు పలికారు. ఇప్పుడు భారత్ ముందున్న ప్రతి మ్యాచ్ కీలకమే. జట్టు ప్రాథమిక అంశాలపై దృష్టి సారించి, అనవసర ఆలోచనలు పక్కనబెట్టి ఆడితేనే విజయపథంలోకి తిరిగి రావచ్చని పాంటింగ్ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. అభిమానులు కూడా జట్టు పునరాగమనాన్ని ఆశిస్తూ తదుపరి పోరును ఎదురుచూస్తున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com